నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

## అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**




అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాదు మలారం గ్రామంలోని ఐష బిఈడి కళాశాలలో టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎండి. రషీద్ పాల్గొన్నారు. ఇలాంటి ప్రయోగాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు బ్రెయిన్ క్యాప్ వాటర్ సైకిల్ సింపుల్ మోటర్ సెంటర్ ఆఫ్ గ్రావిటీ వంటి ప్రయోగ లపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ ప్రోగ్రాం లో అగస్త్య ఫౌండేషన్ ఐ ఎం టి. అనిల్ మరియు ఇన్స్ట్రక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## చికిత్స కోసం రూ.2లక్షల ఎల్వోసీ

**ఆర్మూర్, ప్రభాతవార్త :**



ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన వ్యక్తి కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయల ఎల్ఓసీని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పిప్రి గ్రామానికి చెందిన ఎస్ రమేష్ రెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. కాగా వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ని ఆశ్రయించారు. వెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి రెండు లక్షల రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారు. జీవన్ రెడ్డి బుధవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారు. రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# సహకారంలో 'స్వాహా'..?


**★అసెంబ్లీ స్పీకర్ ఇలాఖాలో అవినీతి భాగోతం ★ ఇష్టారీతిగా భారీ ఖర్చులు ★ సీఈవో, అధ్యక్షుడి సంతకాలు లేకుండా వ్యవహారం ★ సీనియర్ ఇన్స్పెక్టర్‌తో విచారణ ★ ఇద్దరికీ నోటీసులు జారీ ★ రూ.లక్షల్లో తేడాలు**

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

సాక్షాత్తూ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇలాఖా అది.. అవినీతిపరులకు తనంటే హడల్.. అక్రమాలను సహించని నేతగా ఆయనను స్థానికులు పిలుచుకుంటారు.. తప్పు చేస్తే సహించడని అంటారు.. అక్రమార్కుల పట్ల ఆయనో చండ శాసనుడనే పేరుంది.. అలాంటి నేత నియోజకవర్గంలో అవకతవకలు జరిగాయి. బాన్సువాడ నియోజ కవర్గంలోని కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సహ కార సంఘం ఉంది. ఈ సంఘం పరిధిలో 9 గ్రామాలు ఉన్నా యి. ఈ వర్షాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లను అడ్కాస్ పల్లి, బస్వాపూర్, కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీకి అప్ప గించారు. మిగిలిన సుద్దులం, కొత్తపల్లి, రాంపూర్, లింగాపూర్, కొత్తపల్లి తాండా కొనుగోలు ధాన్యం కేంద్రాలను కొత్తపల్లి సహ కార సంఘానికి ఇచ్చారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లు జరుగు తున్నాయి. గతంలో సైతం ఈ సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోళ్లు జరిగిన విషయం తెలిసిందే. ఇక్కడే సొసైటీ పరిపాలన, నిర్వహణ, కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. సొసైటీపై ఆరోపణలు రావడంతో జిల్లా సహకార అధికారి రంగంలోకి దిగారు. సహకార శాఖ రుద్రూర్ సీనియర్ ఇన్స్ ఎక్టర్ రియాజుద్దీన్‌ను విచారణ అధి,కారిగా నియమించారు. విచారణలో 2020–21, 2021–22 సంవత్సరానికి సంబంధించిన ఖర్చుల్లో అవక తవకలు జరి గాయని, వివరణ ఇవ్వాలని నివేదించారు. నివేదికలో పలు ఆర్థిక లావాదేవిలపై అనుమానాలు వ్యక్తం చేశారు.

**ఇతర ఆరోపణలు సైతం:**

సొసైటీపై ఇతర ఆరోపణలు సైతం వస్తున్నాయి. సంఘం పరిధిలో నడుస్తున్న రైస్ మిల్ ఆధునీకరణ, మరమత్తుల కోసం నిబంధనలకు విరుద్ధంగా రూ. 30లక్షలు ఖర్చు పెట్టారని విమర్శలు వస్తున్నాయి. పరిశ్రమల శాఖ అనుమతి లేకుండా మరమ్మతులు చేయడాన్ని తప్పు పడుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగికి గ్రాట్యుటీ కింద రూ. 2.5లక్షలు చెల్లించడంపై ప్రశ్నిస్తున్నారు. రోజువారీ సిబ్బందికి నెలకు రూ. 10వేలకి మించి ఇవ్వొద్దని నిబంధనలు ఉన్నా రూ. 18వేల వరకు చెల్లించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. లక్ష బస్తాల ధాన్య కొనుగోలు చేస్తే, రూ. 2లక్షల మించి ఖర్చులు చూపెట్టొద్దని తెలిసినా రూ. 13లక్షల ఖర్చు చూయించడం అక్రమాల అనుమానాలకు బలం చేకూరుస్తోంది.



**చర్యలు తప్పవా..?:**

విచారణ నివేదిక అందజేత, సొసైటీ బాధ్యుల హాజరు కావాలనే ఆదేశాల అనంతరం ఉన్నతాధికారుల కోర్టులోకి బంతి వెళ్ళింది. కొత్తపల్లి సంఘం సిఇఓ, అధ్యక్షుడు విచారణలో ఏం జరిగిందనేది ఇంకా గుంభానంగానే ఉంది. అధికారులపై రాజకీయాలు పని చేశాయా? లేదంటే నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాల్సిందే.

**అనుమానాలు ఏంటంటే:**

- 2020 - 21 సంవత్సరానికి సంబంధించి రూ.13,95 ,506 అధిక ఖర్చులు పెట్టారని తేల్చారు.
- 2020-21 ఏడాదికి సంబంధించి రోజువారీ వేతనాలు రూ.7,73,502 అధికంగా చెల్లించారని పేర్కొన్నారు.
- 2021-22 సంవత్సరంలో రూ.10,87,270 లను రోజువారీ వేతనాల కోసం ఎక్కువగా చెల్లించాలని అభియోగం మోపారు.
- 2020-21లో అధిక ఖర్చుల కింద రూ.28,51,521 చూపడాన్ని వేలెత్తి చూపారు.
- 2021-22 ఏడాదిలో రూ.43,30,832 ఖర్చు చేయడంపై వివరణ కోరారు.
- సొసైటీ అధ్యక్షుడు, సీఈవోలు సంతకం లేకుండా బిల్లులు ఎలా మంజూరు చేశారని అడిగారు.
- 2020-21, 2021-22 ఏడాదిల్లో అధిక మొత్తం హెుల్డ్ లో పెట్టడంపై వివరణ కోరారు.
- నోటీసు ఇచ్చిన 15రోజుల్లో వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చించారు.
- అలాగే ఆడిట్ సీనియర్ ఇన్స్ పెక్టర్ అంబర్ సింగ్ సైతం సొసైటీ బాధ్యులకు నోటీసు ఇచ్చారు.

## బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంలో వాహన వేలం

**బాన్సువాడ నవంబర్ 23 ప్రభాతావార్త**




ఈనెల 29న బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంలో వాహన వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యాదగిరి రెడ్డి, ఎస్సై తేజస్విని ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. నిజామబాద్ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ వేలం పాట, కామరెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్లామర్ బైక్ ,టిఎస్ 16 . హెచ్‌టి ఆర్,2610 గల వాహనంకు వేలం నిర్వహిస్తున్నట్లు అన్నారు. వాహనంకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంను సంప్రదించగలరు. ఆసక్తి కలవారు బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనగలరని అధికారులు కోరారు.

## బీఎస్పీ రాష్ట్ర అధినేత ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**బిక్కనూరు, ప్రభాతవార్త**




బిక్కనూర్: బిఎస్పి స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్55వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, సినిమా టాకీస్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, జిల్లా అధ్యక్షులు బాలరాజు, అసెంబ్లీ నాయకులు రాజు, హరిలాల్, తోపాటు కృష్ణ, తేజ, విష్ణు పాల్గొన్నారు.

## రోడ్ల ధ్వంసానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు చేపట్టాలి....

**బోధన్, నవంబర్23 ప్రభాతవార్త :**



రోడ్ల ధ్వంసానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు చేపట్టాలని వైఎస్ఆర్టీపి బోధన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గౌతమ్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మోటర్ వెహికల్ కార్యా లయంలో కార్యాలయ అధికారి అశ్వంత్ కుమార్‌కి వినతిపత్రం అంద౦జేశారు. గ్రామాల్లో కొత్తగా వేస్తున్న బిటి, సిమెంట్ రోడ్ల పై మోతాదుకు మించిన బరువుతో వాహనాలు తిరగడంతో రోడ్లు పూర్తిగా దెబ్బ తింటున్నాయని ఆరోపించారు. మొరం టిప్పర్లు గ్రామాల్లోని ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేని ఇసుక, మొరం వాహనాలు కొత్తగా వేసిన రోడ్ల పై నుండి వెళ్ళటంతో రోడ్లు పాడై ప్రజా ధనం వృధా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హైవే మీద తిరగాల్సిన వాహనాలు గ్రామీణ రోడ్లపై తిరగవచ్చా అని ప్రశ్నించారు. మండలంలోని కొప్పర్తి క్యాంప్ లో కొత్తగా వేసిన రోడ్లు మొరం టిప్పర్లు తిరగడంతో దెబ్బతిన్నాయని, ఇటువంటి వాహనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.

## బొమ్మందేవ్‌పల్లిలో గ్రామసభ



**నసురుల్లాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండల పరిధిలో బుధవారం బొమ్మందేవ్ పల్లి గ్రామంలో ప్రభుత్వ నిబంధనల మేరకు పోడు భూ ముల లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తామని ఎంపీడీవో సుబ్ర హ్మణ్యం అన్నారు. గ్రామ సర్పంచ్ సత్యనారాయణ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసి ల్దార్ బావయ్య ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఆర్ఐహనుమాన్లు గ్రామ కార్యదర్శి, అటవీశాఖ అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**నస్రుల్లాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త**



నస్రుల్లాబాద్ మండలంలోని బుధవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పెంటయ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో ప్రభుత్వ అధికారుల కార్యాలయంలో రాజ్యాంగ పీఠికను ఏర్పాటు చేయాలి.ఈ సందర్భంగా నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగం పీఠిక ప్రియాంబుల్‌ను ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల కోసం అని తన ప్రాణాలను తెగించి భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగింది అన్నారు. విద్యార్థులకు భారత రాజ్యాంగం గురించి చాలామందికి తెలియదని భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాలలో పెట్టి దేశ ప్రజలకు తెలియజేయాలన్నారు. భారత రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోయిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, పెరియర్ రామస్వామి, భగత్ సింగ్ లాంటి మహనీయుల యావత్ ప్రపంచం భారత రాజ్యాంగం గొప్పదని భారత ర నేటి యువత భారత రాజ్యాంగం యొక్క అవగాహన కలిగించాలి.ప్రజల్లో గ్రామాలో భారత రాజ్యాంగం పై అవగాహన సదస్సులు కూడా ప్రభుత్వం రాజ్యాంగం ధ్వర పొందే హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు .ఇట్టి ప్రెస్ మీట్‌లో అల్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారుమైశయ్య .సతీష్.శ్రీనివాస్. శంకర్ .పోచయ్య .బాలరాజు .సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని క్రీడామైదానంగా ఏర్పాటు చేసిన యువకులు

**రెంజల్, ప్రభాతవార్త**



ప్రభుత్వ స్థలంలో కీడమైదానాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నారు బుధవారం గ్రామంలోని సర్పంచ్‌తో సహా యువకులు కీడమైదన్‌గా గుర్తించి మైదానంలో ఉన్నటు వంటి పిచ్చి ముక్కల్ని తొలగించి ఆట స్థలంగా ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థులు పాటు గ్రామంలోని యువకులకు ఈ మైదానం ఉపయోగ౦పడుతుందని సర్పంచ్ పాముల సాయిలు అన్నారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ యువకులు తదితరులున్నారు.

## రాజీవ్ ప్రమాద బీమా కార్డుల పంపిణీ

**బిక్కనూరు, ప్రభాతవార్త**



మండలంలోని రామేశ్వర్ పల్లి, బిక్కనూర్ మండల కేంద్రంలోని హరిజనవాడ లలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, రాజీవ్ ప్రమాద బీమా కార్డులను టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, ఇందులో భాగంగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, రామేశ్వర్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, యూత్ నాయకులు రాకేష్ రెడ్డి కార్డులను పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రంలోని హరిజనవాడలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాను స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజీవ్ ప్రమాద బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సింగారపు రవి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా పుట్టినరోజు సందర్భంగా అన్నదానం


**బాన్సువాడ నవంబర్ 23 ప్రభాతవార్త**




బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని భారత్ గ్యాస్ యజమాని సత్య సాయి బాబా 97వ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ నరసయ్య విట్టల్ సురేంద్ర గోపి సరి చంద్ తదితరులు పాల్గొన్నారు.


## నిధుల కోసం మంత్రులను కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**- గ్రామాల అభివృద్ధికి నిధులివ్వాలని వినతి**
**- నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితిపై సమీక్ష**
**- సానుకూలంగా స్పందించిన మంత్రులు**



**ఆర్మూర్, ప్రభాతవార్త:**

ఆర్మూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి బుధవారం పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను జీవన్ రెడ్డి మంత్రి దయాకర్ రావు దృష్టికి తీసుకువచ్చారు. ఏ ఏ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయో, వాటి పరిష్కారానికి ఎన్ని నిధులు అవసరమవుతాయో పేర్కొంటూ జీవన్ రెడ్డి మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసి ఆర్మూర్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మంత్రి దయాకర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో జీవన్ రెడ్డి హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల వల్ల పలు గ్రామాలలో రోడ్లు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జీవన్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఏయే గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందో తెలియజేస్తూ ఆయన వినతిపత్రం సమర్పించారు. వీలైనంత త్వరగా అన్నిగ్రామాలలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాగా మంత్రి ప్రశాంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని జీవన్ రెడ్డి మీడియాకు తెలిపారు. జీవన్ రెడ్డి సారథ్యంలో మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసిన వారిలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**బోధన్,నవంబర్23 ప్రభాతవార్త :**
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ భోధించుటకు అతిధి అధ్యాపకుల నియమకానికి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రంగారత్నం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు సంబంధిత సబ్జెక్టులో 55% ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు అయితే 50% మార్కులు ఉన్న వారు అర్హులని పి. హెచ్.డి., లెట్, టెట్ సెట్ ఉత్తీర్ణులు అయిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఇట్టి దరఖాస్తులు నవంబర్ 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కళాశాల కామర్స్ అధ్యాపకులు వినయ్ కుమార్ కు అందజేయాలన్నారు. నవంబర్ 26న ధరఖాస్తు చేసుకున్న వారికి కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూ చేపట్టడం జరుగుతుందన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్



**ధర్పల్లి ప్రభాతవార్త**
ధర్పల్లి మండలంలోని ప్రాజెక్ట్ రామడుగు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్ తండ్రి శివయ్య యాదవ్ నేడు మరణించారు. విషయం తెలుసుకున్న లిగా, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శివయ్య యాదవ్ మృతుడి పార్థివ దేహానికి, పూల మాలలు వేసి నివాళు లర్పిం చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించిన ఎమ్మెల్యే కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శవయాత్ర సమయంలో, దప్పులు కొట్టే వాళ్లకు, ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో స్థానిక లిజిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు జడ్పిటిసి జిల్లా ఒలంపిక్స్ ఉపాధ్యక్షులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ గారులి, ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ గారు, మండల ఎంపీపీ నల్ల సారిక హనుమంత రెడ్డి గారు, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి గారు, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు పిసు రాజ్ పాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రాజేందర్ స్థానిక సర్పంచ్ సుబేదర్ గారు,టిఆర్ఎస్ పార్టీ అనుబంధ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే బిగాల





**మాక్లూర్, సూర్య, నవంబర్ 23**
నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా బుధవారం తన స్వగ్రామమైన మాక్లూర్ మండల కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో తన తండ్రి బిగాల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం సొంత నిధులతో చేపట్టిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకుముందు రామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి గ్రామ పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేశ్ మాట్లాడుతూ, ఇంతవరకు జిల్లాలో ఏ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో లేని సౌకర్యాలు కూడా మాక్లూర్ పాఠశాలలో ఉంటాయని చెప్పారు. పాఠశాలను సకల సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చే అవకాశం తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పుట్టి పెరిగిన ఊరికి సేవ చేయాలని తమ తండ్రి ఎప్పుడూ చెప్తుండేవారని గుర్తు చేశారు. తమ పిల్లల చదువు, ఆస్తుల గురించి కాకుండా సొంతూరి అభివృద్ధి గురించే అనుక్షణం పరితపించేవారని చెప్పారు. గ్రామంలో వీలైనన్ని ఎక్కువ వసతులను కల్పించడం ద్వారా తమ తండ్రి కలను సాకారం చేస్తామన్నారు. గ్రామస్తుల సహకారంతో రెండు గుళ్లు, ఒక బడి, శ్మశాన వాటిక నిర్మాణంలో తమ కుటుంబానికి దాతగా భాగస్వామ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ అశోక్ రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,సుదర్శన్ లక్ష్మినారాయణ,టీఆర్ఎస్ నాయకులు,గ్రామ పెద్దలు ఉన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి

**రెంజల్, ప్రభాతవార్త**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ ఈ లింగం అధ్యక్షతన నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ్టషాల గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తూ ప్రజల్ని మోసం చేస్తూ ఎన్నికలలో ప్రజల ఓట్ల ద్వారా గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడుదారుల కొమ్ము కాస్తూ 10 లక్షల కోట్ల రూ పాయలు పెట్టు బడుదారులకు మాఫీ చేస్తూ రైతులకు వ్యవసాయ కూలీ లకు కార్మికులకు మోసం చేస్తూ దోపిడి విధానం కొనసాగిస్తున్నాయి కేంద్ర బిజెపి ప్రభుత్వం నల్ల డబ్బు తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని ఎనిమిది సంవ త్సరాల అయినప్పటికీ ఇప్పటికి ఇవ్వడం లేదు దీంతోపాటు కులాలు, మతాల పేరు మీద విద్వేషాలు రెచ్చ గొడుతూ దేశవ్యాప్తంగా మధ్య చీలిక తెస్తూ పబ్బం గడుపుతున్నారు రాష్ట్ర ప్రభుత్వము ప్రతి కుటుంబానికి ప్రతి పేద భూమిలేని పేదలకు మూడు ఎకరాల భూమిని చెప్పి దళిత బంధు మీతో దళితులకు ఏనాటికి పూర్తి చేస్తారో తెలియదు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ అని ఆశలతో కల్పించి ఇప్పటికి పూర్తయిన పరిస్థితి లేదు రైతులకు ఏక కాలంలో రుణమాఫీ నేటికీ ఇవ్వడం లేదు తదితర సమస్యలన్నీ పరి ష్కారం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించటం జరిగింది అనంతరం రెంజల్ మండలం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా షికారి శ్రీనివాస్ మండల కార్యదర్శిగా పుష్పార్ లింగం మండల కోశాధి, కారిగా సుందరి సాయిలు ఉపాధ్యక్షులుగా బోర్గం లక్ష్మయ్య సాయ కార్యదర్శిగా మస్కట్ సాయిలు ఉపాధ్యక్షులుగా బాయికాడి భీమయ్య దర్శిగా కోటయ్యను ఎన్నుకోవడం జరిగింది

## సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు



**బిచ్కుంద, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని భగవాన్ సత్య సాయి బాబా 97 జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. బిచ్కుందలోని రామ్ మందిరలో సత్య సాయిబాబా కుంకు మార్చన, హెూమం, భజన కార్యక్రమం, బాబు యొక్క జూల నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బాబా కృప కటాక్షాలు పొందినారు.బి సురేష్, గాండ్ల సురేష్, దశరత్ స్వామి వేద్ భూషణ్ సార్, %చీవీ% బాలరాజ్, దండి సాయి, మర పోశెట్టి, భద్రయ్య, నాలం శ్రీనివాస్ నాలం శంకర్, నాలం ప్రేమ్ ం పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల చైర్మన్‌కు సన్మానం




**మద్నూర్ : ప్రభాతవార్త**
మద్నూర్ మండలం కేంద్రములో గల తెలం గాణ గురుకుల బాలుర ఉన్నత పాఠశాలలో వారము రోజుల క్రితము విద్యా ర్థుల తల్లి తండ్రులు వినోద్ పాటిల్ ను స్కూల్ చైర్మన్ గా ఏకి గ్రీవంగ ఎన్నుకోవటం తో బుదువారాము రోజున మద్నూర్ తె రాస నాయకులు సన్మానము చేయడము జరిగినది ఈ కార ్యక్రమంలో స్థానిక సర్పంచ్ దరాస్ వార్ సురేష్ ఉప సర్పంచ్ విఠల్ ఎంపిటిసి సంగీత కుశాల్ కుటుంబం సభ్యులు తె రా స ప్రచార మండల కార్యదర్శి రచ్చ కుశాల్ టౌన్ అధ్యక్షులు హణమండ్లు వార్డు సభ్యులు ఇక్బాల్, అరుణ్లు ఉన్నరు.

## కేజీబీవి విద్యార్థినిలకు క్రీడా సామాగ్రి అందజేత

**భీంగల్, ప్రభాతవార్త, 23 నవంబర్**
భీంగల్ లోని కస్తూర్బా బాలికల విద్యా కేంద్రంలో చదువుకుంటున్న బాలికల కోసం రెండు వాలీ బాల్ లను, వలను మరియు రెండు ఖో ఖో స్తంభాలను "ముత్యాల సునీల్ కుమార్" ఆధ్వర్యంలో వారికి ఉచితంగా పంపిణీ చేసినట్లు 'దైడి సురేష్' బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ బాలికల కోసం మంచి సందేశం పంపినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు కేవలం మంచిగా చదువుకోవడమే కాకుండా మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఆయన సూచించారు. శారీరక ఆరోగ్యంగా ఉంటేనే చదవులు ఒంటబడుతాయని చెప్పారు. జిల్లా బాక్సింగ్ ఆణిముత్యం "నిఖత్ జరీన్" పేద కుటుంబం నుండి వచ్చి అంచెలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ప్రతిష్టాత్మక అర్జున అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మీరు కూడా వివిధ క్రీడా రంగంలో చక్కగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. బాలికల కోసం క్రీడా సామాగ్రిని అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కేజీవీపీ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల బృందంప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భీంగల్ మండలం బాచంపల్లి గ్రామానికి చెందిన పహిం స్థానికంగా అదే గ్రామంలో హెూటల్ నడుపుకుంటూ తన కూతుర్ని మహేష్ ఇటీవల విడుదల చేసిన నీటి పరీక్షలు 30 76 ర్యాంక్ ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విషయాన్ని తెలుసుకొని ఆరంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని



సందర్శించి ఎంబిబి సాధించిన విద్యార్థిని తోపాటు వారి తల్లిదండ్రులను సన్మానించి అభినందించడమే కాకుండా అభినందనలు తెలియజేశారు. ఎంబిబిఎస్ లోను రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మండలానికి జిల్లాకు పేరు తీసుకురావాలని తన వంతు సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి విద్యార్థినికి మరియు వారి తల్లిదండ్రులకు మనోధైర్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సునీల్ యువసేన నాయకులు, కేజీబీవి ఉపాధ్యాయినీలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని అందరూ వ్యతిరేకించాలి

### అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పున్నయ్య

**డిచ్‌పల్లి ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2022ను ప్రగతి శీల శక్తులు అందరూ ఏకమై వ్యతిరేకించాలని తెలం గాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ .పున్నయ్య సర్ పిలుపునిచ్చారు. పి.డి ఎస్.యూ తెలంగాణ యూనివర్సిటీ మహాసభ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు బిగించిన పిడికిలి పి.డి.ఎస్.యూ జెండాను యూనివర్సిటీ అధ్యక్షులు జన్నారపు రాజే శ్వర్ ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన ఎక నామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పున్నయ్య సర్‌లి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో సాంకేతికమైన నాలెడ్జ్ కాకుండా వృత్తి విద్య కోర్సులు సర్టిఫికెట్ కోర్సులను తీసుకొస్తున్నారని, మతాన్ని విద్యారంగానికి జోడిస్తున్నారని, విశ్వవిద్యాలయలలో అశాస్త్రీయమైన కోర్సులు పెడుతున్నారని, అశాస్త్రీయంగా మూఢనమ్మకాలను పెంపొం దిస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రగతిశీల విద్యార్థులందరూ తులానాత్మక అధ్యయనం చేసి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ ప్రో.డా.సరితా మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సమ



స్యలు ఉన్నాయని, విద్యకు సరైనటువంటి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, పి.డి.ఎస్.యూ విద్యార్థులు విద్యా రంగ సమస్యలపై నిరంతరం జార్జ్ రెడ్డి ,జంపాల ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.దత్తహరి సర్. యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు జన్నారపు రాజేశ్వర్,సంతోష్ .యూనివర్సిటీ నాయకులు గౌని ప్రసాద్ .మరియు రవీందర్. అక్షయ్.హనుమాండ్లు .జయంతి తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్ బియ్యం పట్టివేత



**నిజామాబాద్ సిటీ, ప్రభాతవార్త :**
అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నారు. సీపీ నాగరాజు ఆదేశాల మేరకు ఆర్మూర్ వద్ద ఐషర్ వాహనాన్ని పోలీసులు పట్టుకొని, 75క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. బాల్కొండ కు చెందిన అవైజ్ ఖాన్, నిజామాబాద్ నగరానికి చెందిన మోహిన్ బియ్యం స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మోహిన్ ను పోలీసులు అదుపులోకి తీసుకోగా, అవైజ్ పరారీలో ఉన్నాడు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రభాతవార్త, బాల్కొండ:**
మెండోరా మండలం కోడిచర్ల గ్రామానికి చెందిన నర్సు ఇటీవలే కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెల్సుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ బుధవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.పేద కుటుంబం కావడంతో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

## చెట్టుపై నుండి దూకి ఆత్మహత్య

**మాక్లూర్, ప్రభాతవార్త, నవంబర్ 23**
మాక్లూరు మండలం బొంకన్ పల్లి గ్రామానికి చెందిన యం.సాయిలు (39)సంవత్సరాలు,ఆర్థిక ఇబ్బందులు తాళలేక మృతి చెందినట్లు మాక్లూర్ ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు.మంగళవారం అర్ధరాత్రి రెండు గంటల వరకు భార్య, పిల్లలతో ముచ్చటించి,అదే రాత్రి వేపచెట్టు పై ఎక్కిదూకి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వికలాంగుల హక్కుల సాధనకై తరలిరావాలి

**బోధన్, నవంబర్23 ప్రభాతవార్త :**



హక్కుల సాధనకై తరలిరావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుజాత సూర్య వంశీ మాట్లాడుతూ వికలాంగుల ఫించన్ ను 6000 రూపాయలకు పెంచాలని, వికలాంగుల సంక్షేమ శాఖ స్వతంత్రత కోసం, సహకార సంస్థ బలోపేతం సాధనకై నవంబర్ 26న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని నాన్ టీచింగ్ హాల్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యానగర్ లో నిర్వహించే సభకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మన హక్కులు, ఆత్మగౌరవం రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధించుకునే దిశగా నిజామాబాద్ జిల్లా లోని అన్ని మండలాల నుంచి వికలాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కంటేశ్వర్ బీరప్ప, ఉపాధ్యక్షుడు షేక్ సలీమ్ వున్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు



**ఆర్మూర్:ప్రభాత వార్త:**
ఆర్మూర్ మున్సిపల్ లోని ఆర్మూర్ మామిడిపల్లి పెర్కిట్ లలో ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ ప్లాస్టిక్ వినియోగం పై బుధవారం తనిఖీలు నిర్వహించారు టిఫిన్ సెంటర్లో కిరాణా దుకాణం లలో ప్లాస్టిక్ తనిఖీలు చేసి ప్లాస్టిక్ గ్లాస్ లను కవర్లను స్వాధీనం చేసుకుని జరిమానాలను విధించారు పట్టణంలో ఎవరు ప్లాస్టిక్ అమ్మ వద్దని కొనవద్దని ప్లాస్టిక్లను విక్రయిస్తే కఠిన చర్యలు భారీ జరిమానాలు విధిస్తామన్నారు బజారుకు వెళ్లే సమయంలో ప్రజలందరూ జూట్ సంచులను తీసుకెళ్లి సరుకులను కొనుగోలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి మున్సిపల్ సిబ్బంది అశోక్ కుమార్ ప్రశాంత్ అక్షయ్ రమేష్ పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 25 తుది గడువు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రూ.300 అపరాధ రుసుంతో ఈ నెల 25 వరకు గడువు పొడిగించినట్లు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సి పల్ రామ్మోహన్ రెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్త రంజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోర్తాడ్ చేరుకున్న బీజేపీ పాదయాత్ర

**మోర్తాడ్ ప్రభాతవార్త**
మోర్తాడ్,:బాల్కొండ నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్న బిజెపి నేత మల్లికార్జున్రెడ్డి సోమవారం మోర్తాడ్ మండలకేంద్రంకు చేరుకున్నది ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజు సోమవారం సోమ వారం మండల కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవానికి వచ్చి ఆయన మాట్లాడిన మాటలకు అభివృద్ధిలో పోటీ పడాలన్న మాటలకు కౌంటర్ ఇవ్వడం జరిగింది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామా లలో జరిగే అభివృద్ధి పనులు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అని అన్నారు గ్రామాలలో సీసీ రోడ్లు గాని పల్లె ప్రకృతి వనం గాని వైకుంఠధామాలు అన్ని కేంద్ర ప్రభుత్వం నిదులతోని అభివృద్ధి జరుగుతుందని మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని కాషాయం జెండా ఎగురుతుందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నా రని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని టిఆర్ఎస్ మీటి ంగ్లకు రాకపోతే 500 జరిమానా విధిస్తామని మహిళా లకు భయ పెడుతున్నారని, పెన్షన్ కట్ అవుతుంది డబుల్ బెడ్ రూమ్ ఇందు ఇవ్వమని ప్రజలను ఈ విధంగా భయపెడుతూ మీటింగ్లకు తీసుకు



వస్తున్నారని, అదే బిజెపి మీటింగ్లకు పాదయాత్రలకు స్వచ్ఛందంగా ప్రజలు తరలివస్తున్నారని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు టిఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యేను కలవాలన్న స్థానికులు కల్వలేని పరిస్థితిన ఉందని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగ వివక్ష, సామాజిక అంశాలపై మహిళా సంఘాలకు అవగాహన

**వేల్పూర్ ప్రభాతవార్త**
తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టి సెర్ప్ మండల సమాఖ్య వేల్పూర్ వారి ఆధ్వర్యంలో లిలింగ వివక్షత సామాజిక అంశాల పట్ల అవగాహన సదస్సులి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డిఓ సార్ చందర్ నాయక్ మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్నటువంటి బాల్య వివాహాలు లిఆడపిల్ల పుట్టుకపై ఉన్నటువంటి అపోహలులి లిగృహహింస మహిళలపై జరిగే హింస లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టాల గురించి అదే విధంగా విద్య హక్కు చట్టం గురించి లిపని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్నటువంటి లైంగిక వేధింపులకు సంబంధించినటువంటి అంశాల మీద అవగాహన కల్పిస్తూ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్పూర్ గ్రామంలోని అన్ని చిన్న సంఘాల మహిళలు పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ఎసిపి ప్రభాకర్ రావ్ ఆర్డీవో శ్రీనివాసులు ఏపీడి మధు సూధన్ జిల్లా డిపిఎంలు నూకల శ్రీనివాస్ ,సంధ్యారాణి మేడం,మారుతి ,ఏపీఎం కిరణ్ కుమార్ సరోజని మేడం సీసీలు



ప్రకాశం,రవి,మురళి,రాధ యం.యస్ సిబ్బంది ప్రసాద్ ,నవీన్ కుమార్ వివోఏలు పాల్గొన్నారు.

## వాహనదారులు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబం ధించిన వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని.. నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలోకి వచ్చే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. లేకుంటే జరిమానాలను సైతం విధిస్తామన్నారు.



# భయపడేదే లేదు.. తిప్పికొడదాం

■ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ■ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం

(నిజామాబాద్ ప్రతినిధి - ప్రభాత వార్త)

భారతీయ జనతా పార్టీ ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను తమపైకి ఉసిగొల్పినా భయపడే ప్రస్తకే లేదని, భయపడే తత్వం తెలంగాణ ప్రజల్లోలేదని, నిలబడి కొట్లాడు తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాజకీయంగా బలంగా ఎదిగిన వివిధ పార్టీ నాయకులను గద్దల్లాగా ఎత్తుకు పోవాలన్న ఆలోచన తప్ప బీజేపీకి ఇంకోటి ఏమీ లేదని స్పష్టం చేశారు. రాముడి పేరు చెప్పాలి రౌడీయిజం చేయాలన్నది బీజేపీ పద్ధతి అని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసలు బీజేపీ వాళ్లకు రాష్ట్రంలో ఏం పని? 'రామ్ రామ్ జాప్న.. పరాయి లీడర్ ఆప్నా' అనేదే బీజేపీ పని, ఆ పార్టీకి ఒక నాయకుడు లేడు, ఒక సిద్ధాంతం లేదు, వాళ్లు అసలు ప్రజలలో లేరు అన్నారు. వాళ్లలో పనిచేసిన వాళ్ళు ఎవరూ లేరు కాబట్టి ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీకి నాయకులు లేరు. పోటీ చేసినా వాళ్లు ఎన్నికల్లో గెలువరని భావించి కాంగ్రెసు, టీఆర్ఎస్ వంటి పార్టీల్లో పెద్ద లీడర్లపై కేసులు పెట్టి, ఐటీ దాడులు చేయించి ప్రలోభావాలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీలో చేరకపోతే ఈడీ, ఐటీ సంస్థలను ఉసిగొల్పుతున్నారు. దేన్ని ఉసిగొలిపిన తెలంగాణ ప్రజలు భయపడే వాళ్ళు కాదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎవరినీ వదిలిపెట్టకుండా మన దగ్గర గత నెల రోజులుగా ఐటి దాడులను చేస్తున్నారు. చట్టబద్ధంగా వ్యాపారాలు చేస్తున్నారు. అధికారులు వివరాలు అడిగితే పత్రాలు ఇస్తాం చూసుకోండి అంతేగాని దాంట్లో భయపెట్టేదేముంది? ప్రచారం చేసుకోవడానికి ఏముంది? ఎందుకోసం ఇట్ల చేస్తున్నారు ?" అని నిలదీశారు. మన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి వచ్చిన వాళ్లు బీజేపీ జాతీయ అగ్రనేత బీఎల్ సంతోష్ పేరు ప్రస్తావించారన్నారు. ఆయనను విచారణకు రమ్మని సిట్ అధికారులు పిలుస్తే రావడం లేదని, ఎందుకు అంత



భయమని ప్రశ్నించారు. "మన దగ్గర దొరికిన దొంగలను విచారణ చేయవద్దట. యాదగిరిగుట్టలో బండి సంజయ్ దొంగ ప్రమాణాలు చేశారని ఎద్దేవా చేశారు. నిన్న ఏడ్చాడు ఎందుకు ఏడ్చాడో నాకు అర్థం కాలేదు. దొరికిన దొంగను అరెస్టు చేయకుండా కోర్టుకు వెళ్తే విచారణకు రావాల్సిందేనని బీఎల్ సంతోష్ కి కోర్టు ఆదేశించింది. అయినా కూడా ఆయన విచారణకు హాజరు కావడం లేదు. టీఆర్ఎస్ మంత్రులు ఐటీ, ఈడీ, సీబీఐ వాళ్లు పిలిస్తే వెళ్తున్నారని కానీ బిఎల్ సంతోష్ ఎందుకు రావడం లేదు అన్నది ప్రజలు ఆలోచించాలి" అని కవిత కోరారు. దొంగ యూనివర్సిటీ వాట్సాప్ యూనివర్సిటీలో బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే బీడీ కార్మికులకు 2000 రూపాయల పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. కానీ ఆ 2000 మొత్తం మోడీ ఇస్తున్నట్లు ఆ వాట్సాప్ లో బిజెపి ప్రచారం చేస్తున్నదని, అటువంటి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో రాహుల్ గాంధి ఎందుకు పాదయాత్ర చేశారో ఆయనకే తెలియదు. రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా తెలంగాణకు ఎందుకు వచ్చారో ఆయనకే తెలియదని, తెలంగాణకు ఏం చేస్తారో కూడా చెప్పలేదని అన్నారు. దక్షిణ తెలంగాణలో మునుగోడులో ఉపఎన్నిక జరుగుతుంటే ఆయన ఉత్తర తెలంగాణ మీదుగా నడుచుకుంటూ వెళ్లిపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ నేతలవన్నీ ఉత్తర కుమార మాటలేనని, కాబట్టి కాంగ్రెస్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి ఎప్పటికీ గులాబీ కండువాకు కంచుకోటగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ యువకులకే 95% ఉద్యోగాలు కల్పించడానికి వీలుగా రాష్ట్రపతి ఉత్తర్వుల సవరించాలని కేంద్రానికి ప్రతిపాదించామని, ఆ తర్వాత రాజకీయ చరిత్ర వల్ల అక్కడి నుంచి ఆమోదం వచ్చిన తర్వాత ఉద్యోగాలు నోటిఫికేషన్లను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. దాంతో 96 వేల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. కేసీఆర్ ఏ పని కూడా మీద ఉట్టి ఉట్టిగా చేయరని, పకడ్బందీగా చేస్తారని చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని 100 సంవత్సరాలుగా గిరిజనులు పోరాటం చేస్తున్నారని, కానీ అప్పటి ప్రభుత్వాలు ఏమీ పట్టించుకోలేదని గిరిజనులకు గౌరవం కూడా ఇవ్వలేదని కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడమే కాకుండా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అందుకోసం జిల్లాకు రూ. 10 లక్షల చొప్పున అందిస్తోందని వివరించారు. గిరిజన రిజర్వేషన్ల పెంపుని మోదీ ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెంచకున్నా సరే సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని అన్నారు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ 10 శాతం రిజర్వేషన్ తోని గిరిజనులకు కలిగే లాభం గురించి తండాల్లోకి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేంధర్, జహిరాబాద్ ఎంపి బిబి పాటిల్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదుకునే దేవుడు కేసీఆర్

◆35మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

◆నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా



నిజామాబాద్ ప్రతినిధి - ప్రభాత వార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపదలో ఆదుకునే దేవుడని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పొగిడారు. నిజామాబాద్ నగరానికి చెందిన 35మందికి రూ.14,38,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పార్టీ అర్బన్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేదకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో, ఆరోగ్యశ్రీతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులందరికీ సైతం ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వందల కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. నగర ప్రజలేవరైన అత్యవసర పరిస్థితుల్లో ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందితే, చికిత్సకు సంబంధించిన బిల్లులతో అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేయకున్నోల్లకు వీలయినంత ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి , మాజీ మేయర్ ఆకుల సుజాత, పార్టీ రాష్ట్ర నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, జిల్లా నాయకులు రవి చందర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు,యెనుగందుల మురళి,శివ చరణ్,సాయి వర్ధన్,బట్టు రాఘవేందర్,ఎర్రం గంగాధర్,అంత రెడ్డి దేవి,నిచెంగు కృష్ణ,చాంగు భాయ్,చంద్ర కల,నీలగిరి రాజు, భారీ,చంద్ర భూషణ్, సీతారాం,ముత్యాలు,అరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్వోసీలు మంజూరు

ఆర్మూర్,ప్రభాత వార్త:

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన చికిత్స పొందలేని ఒక వ్యక్తికి పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అండగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాక్లూరు మండలంలోని కల్లడి గ్రామానికి చెందిన ఏ. రాజన్న గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ని ఆశ్రయించారు. వెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి రెండు లక్షల రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారు. జీవన్ రెడ్డి బుధవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారు. రాజన్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

**అనారోగ్య బాధితుడికి రూ.2లక్షల ఆర్థిక సాయం..**

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి ప్రభుత్వం సీఎం ఆర్ ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్ వో సీ మంజూరు చేసింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మంథని పోచమ్మ వీధికి చెందిన పీ.అలెగ్జాండర్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ని ఆశ్రయించారు. వెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి రెండు లక్షల రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారు. జీవన్ రెడ్డి బుధవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారు. అలెగ్జాండర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

**లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరు..**

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి ప్రభుత్వం సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ఒక లక్ష రూపాయలఎల్ వో సీ మంజూరు చేసింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాక్లూరు మండలంలోని గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఎస్. మాధవ అనే వ్యక్తి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ని ఆశ్రయించారు. వెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి లక్ష రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారు. జీవన్ రెడ్డి బుధవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారు. మాధవ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మాల మహానాడు బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరవ్వాలి'




నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త

మాల మహానాడు అధ్వర్యంలో ఈనెల 26న రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని మాల మహానాడు - నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాంది వినయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎడ్ల ధన్ రాజ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడుతూ.. 26న నిజాంబాద్ లో ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త

నిజామాబాద్ అర్బన్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 35 చెక్కులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగల్ గణేష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనారోగ్య పాలాయి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు %జవీ=ఖీ% కు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ సహాయం అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర మేయర్ దండూ నీతూకిరణ్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 'మైనార్టీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం'



నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త

మైనార్టీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు కొనియాడారు. బుధవారం నిజామాబాద్ నగరంలో సొసైటీ ఆధ్వర్యంలో 9,10 తరగతుల విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ శకూర్, కార్యదర్శి అఫ్జల్ తేజాన్, సైదుద్దీన్, ఫయాజ్, భూమయ్య, సమీర్ పాల్గొన్నారు.

### 14న రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయండి

నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త

అఖిల భారత రైతు కూలీ సంఘం %ూ×ఖమీ% రాష్ట్ర జనరల్ కౌన్సిల్ డిసెంబర్ 14న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగనున్న కౌన్సిల్ ను రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని %ూ×ఖమీ% రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ రైతులకు పిలుపునిచ్చారు. %ూ×ఖమీ% నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నగరంలో %చీ=% భవన్ కోట గల్లీలో జిల్లా అధ్యక్షులు కే.గంగాధర్ అధ్యక్షతన జరిగింది.

## ఎమ్మెల్యేను కలిసిన జన్నేపల్లి యువకులు



నవీపేట్, ప్రభాతవార్త, నవంబర్ 23

నవీపేట్ మండలంలోని జన్నేపల్లి గ్రామా యువకులు బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ను కలవడం జరిగింది.జన్నేపల్లి గ్రామంలో నిరుపేదలైన కుటుంబలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలనీ అలాగే ఓపెన్ జీమ్ ను గ్రామంలో ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను యువకులు కోరడం జరిగింది.వీటికి బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండ మంజూరు చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.యువకులు ఎమ్మెల్యేను పూలదండతో సత్కరించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెరాస గ్రామా యువ అధ్యక్షుడు బట్టు హరీష్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



ప్రభాతవార్త, బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని నాలుగు గ్రామాల లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయం వద్ద 11 మందికి కల్యాణలక్ష్మీ,షాధిముబారక్ చెక్కులను ఎంపీపీ లావణ్యలింగాగౌడ్, జడ్పీటీసి దాసరి లావణ్యవెంకటేష్, తహశీల్దార్ వినోద్,మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్ చేతుల మీదుగా బుధవారం రోజున అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక తోబుట్టువుగా ఉన్నారని, దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల కోసం కల్యాణలక్ష్మీ,షాధిముబారక్ పథకాన్నీ ప్రవేశ పెట్టారని అన్నారు. ఒక్కొక్క లబ్ధిదారులకు ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలు చొప్పున అందజేయడం జరిగిందని వారు తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు సంతకుల సాయమ్మజువ్వన్న, నాగులభూదేవిపల్లి కిషన్, ఎంపీటీసీలు మామిడి దివ్యారాకేష్, కన్న లింగవ్వపోశెట్టి,మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,ఉప సర్పంచ్లు షేక్ వాహబ్,పస్తం చిన్న రాజన్న,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డి,తెరాస మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,రైతు బంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,వేల్పూర్ మార్కెట్ డైరెక్టర్లు వేంపల్లి చిన్న బాల్ రాజేశ్వర్,సయ్యద్ మాజారోద్దీన్,సొసైటీ డైరెక్టర్లు డాక్టర్ ప్రసాద్ గౌడ్,మండల గంగారాం,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్, కోటగిరి శ్రీకాంత్ చారి,మాజీ కో ఆప్షన్ సభ్యులు షాహిద్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ ఇఫ్తాకారోద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు చురుకుగా పని చేయాలి

నిజాంసాగర్ నవంబర్ 23, ప్రభాతవార్త:

గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు కోసం కార్యకర్తలు చురుకుగా పని చేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోల్ల దుర్గారెడ్డి అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ సర్కార్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లు, కేసిఆర్ కిట్, వ్యవసాయ రంగానికి ఉచిత కరెంట్, రైతు బీమా, రైతుబంధు, దళిత బంధు, తెలంగాణకు హరితహారం పథకం, పల్లె ప్రకృతి వనం, తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గైని విఠల్, సింగల్ విండో వైస్ చైర్మన్ గుమస్తా శ్రీనివాస్, నాయకులు చాకలి రమేష్ కుమార్,పిట్ల సత్యనారాయణ, బంగ్లా ప్రవీణ్,మంద బాల్ రాం, దాచ కిషన్, గంగారాం,చాకలి లక్ష్మన్, మంగలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

బిక్కనూర్, ప్రభాతవార్త:

మండలంలోని భాగిర్తి పల్లి గ్రామానికి చెందిన బుధవ్వ (70) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఉన్న సజ్జపై సర్ఫ్ ప్యాకెట్ తీసు కునేందుకు వెళ్లిన భుదవ్వకు అక్కడ తేలిన వైర్లు ఉండడంతో విద్యుత్ ఘాతానికి గురైంది. వెంటనే చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

బిక్కనూర్, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమల్లారెడ్డిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,అలాగే జానకంపేట్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల ఎన్సిసి శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామానికి చెందిన చంద్రలేఖ అనే విద్యార్థినిని మంగళవారం గ్రామానికి చెందిన విక్టరీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వ ర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జంగ బోయిన స్వామి, ఉపాధ్యక్షులు బుద్దరవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజు, కోశాధికారి బుద్ద ఆంజనేయులు కార్యదర్శి గులపర్తి రాజేందర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలపై కళాబృందం అవగాహన

ఆర్మూర్: ప్రభాతవార్త:

ఆలూరు మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆర్టీసీ అందిస్తున్న సేవలపై కళాబృందం సభ్యులు మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించి వివరించారు. ఆర్టీసీ సంస్థ అందిస్తున్న రాయి తీలను, పాసులను, పథకాలను పాటల రూపంలో నాటికల ద్వారా కళాబృందం సభ్యులు ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను తక్కువ ధరకే కిరాయికి తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాధ్యమని ఆర్టీసీకి ప్రజలందరూ అండగా ఉండాలని కళాబృందం సభ్యులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం డిపో మేనేజర్ కవిత, చిన్నారెడ్డి గంగారెడ్డి, బృందం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆర్మూర్: ప్రభాత వార్త:

ఆర్మూర్ మండలంలోని ఫతే పూర్ గ్రామంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మీ లింబాద్రి, మం గళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డిలకు లబ్ధిదారుల తరపున సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ హన్మాండ్లు, టిఆర్ఎస్ నాయకులు వజ్రం రెడ్డి, సోదరు రెడ్డి, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓకు వినతి

బిచ్కుంద, ప్రభాతవార్త

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ బిచ్కుంద శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ్ మహిళా కన్వీనర్ సారిక మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 3860 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని లేనియెడల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉద్యమాలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఏదైతే ఫీజు రియంబర్స్మెంట్ ఉందో అది విద్యార్థుల యొక్క ప్రథమకు అది విద్యార్థుల సొమ్ము కాబట్టి అది ఆపే అధికారం మీకు లేదని కావున వెంటనే దీని పైన స్పందించి విద్యార్థుల యొక్క ఫీజులను అతి త్వరలో చెల్లించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్పిడి వెంకట్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ అనిల్ నాగరాజ్ సునీత పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ఇంఛార్జీగా కాశీనాథ్ పటేల్

మద్నూర్, ప్రభాతవార్త

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఓటరు జాబితాను ఇంచార్జ్ కొండ గంగాధర్ సోమూర్ కాశినాథ్ పటేల్ ఇంచార్జ్ గా నియమితులైయరు మద్నూర్ సర్పంచ్ దరస్‌వార్ సురేష్. ఉపసర్పంచ్ బి విఠల్‌ను జాబితా ప్రక్రియను అందజేశారు..ఈ విదంగా సర్పంచ్ మాట్లాడుతూ మద్నూర్‌లో ఓటర్స్ 6225 ఉండగా 100మంది ఓటర్లకు ఒక కార్యకర్తగా నియమించాగా 62 మంది కార్య కర్తలను నియమించవాల్సి ఉంటుందానారు. ఈ కార్యక్రమంలో కంచిన్ వార్ హన్మాండ్లు. యుసురేష్. రచ్చ కుశల్. పాంచాలి గోపి. తులసి రామ్. టి రాజు. దేవి దాస్. పాషా బాయ్. టి అర్ ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.